


మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట


# ఢిల్లీ కేంద్రంగా వాల్మీకులు ఉద్యమించాలి

- వాల్మీకులకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో ప్రకటన చేయించా..
- మిత్రులు ఈటల సహకారంతో కిషన్‌రెడ్డిని కలిసి బీజేపీ ఎంపీలకు వినతిపత్రాలు ఇవ్వండి
- ఢిల్లీలో నెలరోజుల ఉద్యమానికి నేను ఏర్పాట్లు చేస్తా
- వాల్మీకి బోయలతో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి





వాల్మీకులను ఉద్దేశించి మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** వాల్మీకి బోయల డిమాండ్ మేరకు వారిని ఎస్టీ జాబి తాలో చేర్చేందుకు వాల్మీకులంతా ఐక్యంగా ఏర్పడి ఢిల్లీ కేంద్రంగా ఉద్యమించాలని రాష్ట్ర వ్యవసా యశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి బోయలకు ఇచ్చిన హామీ మేరకు ఎస్టీ జాబితాలో చేర్చేందుకు అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేయడంపై హర్షం వ్యక్తం చేసూత ఆదివారం వాల్మీకి బోయలు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి వాల్మీకి బోయలైన ప్రజా ప్రతినిధులు, నాయకులను ఉద్దేశించి మంత్రి మాట్లా డుతూ తాను ఇచ్చిన హామీ మేరకు అసెంబ్లీలో ముఖ్యమంత్రితో ప్రకటన చేయించానని మంత్రి పేర్కొన్నారు. అంతటితో ఆగకుండా ఢిల్లీ కేంద్రంగా పోరాటం చేసి రిజర్వేషన్ సాధించుకోవాలని మంత్రి కోరారు. మిత్రులు ఈటల రాజేందర్ ద్వారా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అపాయింట్‌మెంట్ తీసుకోని బీజేపీ ఎంపీలను కలిసి వినతిపత్రాలు ఇవ్వాలని తదుపరి పార్లమెంట్ సమావేశాల్లో ఈ తీర్మానం ఆమోదం పొందేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని వాల్మీకి బోయ లకు ఆయన పిలుపునిచ్చారు. ఢిల్లీలో ఒకనెల పాటు ఉండి ఉద్యమించడానికి వాల్మీకి బోయలకు తానే ఏర్పాట్లు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.



మంత్రి నిరంజన్‌రెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న వాల్మీకి బోయలు

**రోడ్ల విస్తరణ అనంతరం వనపర్తిలో వాల్మీకి విగ్రహం ఏర్పాటు..**

వనపర్తి జిల్లా కేంద్రంలో వాల్మీకి విగ్రహం ఏర్పాటు గురించి మంత్రి దృష్టికి వాల్మీకి బోయలు తీసుకురాగా అందుకు స్పందించిన ఆయన రోడ్ల విస్తరణ అనంతరం అనువైన స్థలంలో వాల్మీకి కాంస్య విగ్రహం ఏర్పాటు చేయిస్తానని వాల్మీకి బోయలకు హామీ ఇచ్చారు. జిల్లా కేంద్రంలో వాల్మీకి బోయలకు కేటాయించిన అర ఎకరా స్థలంలో అందరికి ఉపయోగపడేలా శిక్షణ కేంద్రం, లైబ్రెరీ, హాల్ ఉండేలా భవనం నిర్మాస్తానని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి ఐక్య చరణ రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు మండ్ల వేణుగోపాల్ నాయుడు, కేటి కురుమన్న, రామ్మూర్తి నాయుడు, నీలస్వామి, హరిశంకర్ నాయుడు, పెంటన్న, రాష్ట్ర మార్ఫెట్ డైరెక్టర్ విజయ్ కుమార్, వెంకటన్న నాయుడు, అమరచింత జడ్పీటీసీ మధులత, టీఎన్జీవో అధ్యక్షులు అశోక్ కుమార్, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు, మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, కోఆప్షన్ మెంబర్ బైల్ శ్రీను, ఉంగ్లం తిరుమల్, మాజీ కౌన్సిలర్ మండ్ల రామకృష్ణ, సర్పంచులు శారద ఆశన్న నాయుడు, దేవేందర్, టికె కృష్ణ, సలేశ్వరం నాయుడు, జగదీష్ నాయుడు, ఎంపీటీసీ సుల్తాన్, వెంకటయ్య, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దముక్కుల రవికుమార్, జిల్లా యూత్ అధ్యక్షులు శివకుమార్, ఎం.కె.భీమన్న నాయుడు, విజయ్, ఆత్మకూర్ కుమార్ బలరాం, నరేష్, సంపత్, మన్యం, వెంకటయ్య, మేస్త్రీ, కావలి రాకేష్ కుమార్, ఆంజనేయులు, సింగోటం సునీల్, వివిధ హోదాలో ఉన్న వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా దేహదారుఢ్య పరీక్షలు

**- ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్, ఎస్పీ పర్యవేక్షణ**



ఈవెంట్స్‌లో పాల్గొన్న అభ్యర్థులు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ స్టేడియం మైదానంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దేహదారుఢ్య పరీక్షలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. అభ్యర్థులు ఉదయం 5గంటల నుంచే ఈవెంట్స్‌కు హాజరయ్యారు. ఆదివారం జరిగిన పరీక్షకు 1128 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా1000 మంది హాజరయ్యారు. వీరిలో కేవలం 349 మంది మాత్రమే ఈవెంట్స్ పూర్తి చేసి తర్వాతి పరీక్షలకు అర్హత సాధించారు. పరీక్షలు సాఫీగా సాగేందుకు ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్ యోగేష్‌గౌతమ్ ఐఏఎస్, ఎస్పీ నరసింహ పర్యవేక్షించారు. సర్టిఫికేట్ల సర్టిఫికేట్ వెరిఫికేషన్ వద్ద తగిన ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎస్పీ చర్యలు తీసుకున్నారు. ఎండలు ఎక్కువగా ఉన్నందునాఅభ్యర్థులు ఓఆర్ఎస్, లిక్విడ్స్ ఎక్కువగా తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.



ఈవెంట్స్‌ను పర్యవేక్షిస్తున్న పోలీస్ అధికారులు

## బైక్‌ను ఢీకొట్టిన బొలేరో వాహనం

**● బైక్‌పై వెళ్తున్న వారు అక్కడికక్కడే మృతి**



బైక్‌ను ఢీకొట్టిన బొలేరో వాహనం, ప్రమాదంలో మృతి చెందిన యువకులు

**అలంపూర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ బాధిత కుటుంబ సభ్యులకు అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం ప్రగాఢ సానుభూతి తెలిపారు. శనివారం మహాశివరాత్రి సందర్భంగా అలంపూర్ జోగులాంబ ఆలయానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో వెళ్లే క్రమంలో మానవపాడు మండలం కొర్విపాడు గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు సాయికుమార్‌గౌడ్, ఆర్.రఫీ, కె. శేఖర్‌లు బైక్‌పై వెళ్తుండగా ఉండవల్లి మండలం భైరపురం గ్రామ శివారులో ఎదురుగా వచ్చిన కోళ్ల బొలేరో వాహనం ఢీకొట్టడంతో బైక్‌పై వెళ్తున్న వారు అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అబ్రహాం అలంపూర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతదేహాలను చూసి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్లతో మాట్లాడి వెంటనే పోస్టుమార్టం చేసి మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే పోలీస్ శాఖ వారితో జరిగిన ప్రమాదంపై తగు విచారణ జరిపించి వారి కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనోరమ, మాజీ సర్పంచ్ కొర్విపాడు రామకృష్ణరెడ్డి, లక్ష్మిరెడ్డి, శంకర్‌రెడ్డి, కో ఆప్షన్‌మెంబర్ అల్లబకాషు, సర్పంచ్ శ్రీనివాసులు, దండోరా మద్దిలేటి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

### రోడ్డు ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించిన జిలా ఎస్పీ

**అలంపూర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** మహాశివరాత్రి సందర్భంగా అలంపూర్ దేవాలయం వెళ్లి జ్యోతి దర్శనం చేసుకుని అనంతరం తిరుగు ప్రయాణంలో వెళ్లే క్రమంలో మానవపాడు మండలం కొర్విపాడు గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు సాయికుమార్, రఫీ, శేఖర్‌లు బైక్‌పై వెళ్తుండగా ఉండవల్లి మండలం, బైరపురం గ్రామ శివారులో రాత్రి 12.30 గం.ల సమయంలో ఎదురుగా వచ్చిన కోళ్ల బొలేరో వాహనం ఢీకొట్టి అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని ఎస్పీ సృజన స్వయంగా వెళ్లి పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అలంపూర్ సిఐ సూర్యనాయక్ ఎస్పీ వివరించారు. ప్రమాద సంఘటనకు సంబంధించిపూర్తి విచారణ చేసిచర్యలు తీసుకోవాలనిఎస్పీ అధికారులను ఆదేశించారు. ఎస్పీ వెంటఉండవెల్లి ఎస్సై బాలరాజు, అలంపూర్ ఎస్సై మహేందర్‌లు పాల్గొన్నారు.

### ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



ఛత్రపతి శివాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యూత్ నాయకులు



**పెద్దమందడి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** ఛత్రపతి శివాజీ మహరాజ్ 393వ జయంతి వేడుకలను విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్, హిందూవాహిని ఆధ్వర్యంలో ఆదివారం పెద్దమందడి మండల కేంద్రంతో పాటు మద్దిగట్ల, దొడగుంటపల్లి వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. పెద్దమందడి మండల కేంద్రంతోపాటు గ్రామాలలో శివాజీ మహరాజ్ చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ నాయకులు మాట్లాడుతూ శివాజీ తల్లి ప్రోత్సాహంతో చిన్నతనంనుండే దేశభక్తి, సమాజ సేవకు అంకితమయ్యారని తెలిపారు. ప్రతి ఒక్కరు హిందూ ధర్మరక్షణ, హిందూ జీవనశైలిని, సనాతన ధర్మ పరిరక్షణకై పాటు పడాల ని దేశాన్ని, సమాజాన్ని కాపాడుకోవాలనిపిలుపునిచ్చారు. భజరంగ్‌బలి నాయకులు పాల్గొన్నారు.

**నవాబ్‌పేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** మండలంలోని వివిధ గ్రామాలలో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా యువకులు బైక్‌ర్యాలీ నిర్వహించారు. మండలంలోని నవాబ్‌పేట, యన్మన్‌గండ్ల, రుద్రారం తదితర గ్రామాలలో స్థానిక యువకులు బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ సాధించిన విజయాలు ఆయన జీవిత చరిత్రను యువకులకు వినిపించారు. కార్యక్రమంలో యువకులు రఘు, వెంకటేష్, రాజు, అనిల్, సురేష్, రాము, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**నారాయణపేట ప్రతినిధి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** భారతదేశం గర్వించదగ్గ హైందవ చక్రవర్తి మొఘలాయిలను సుల్తానులను, నిజాంషాహీలను దేశం నుండి తరిమికొట్టి హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించిన ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి సందర్భంగా పట్టణంలో జాతీయ రహదారిపై గల స్వామి వివేకానంద చౌరస్తాలో ఎబివిపి మక్తల్ పట్టణ యువకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఛత్రపతి శివాజీ మహరాజ్ గుణగణాలను ప్రతి యువకుడు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎబివిపి సభ్యులు, పట్టణ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# జనం బ్రహ్మారథం

- ఊరేగింపుగా వచ్చి ఘనస్వాగతం
- నాడు నేడు అభివృద్ధిలో తేడా చూడండి
- సమస్యలు లేకుండా చేయడమే లక్ష్యంగా వార్డు పర్యటనలు
- హైదరాబాద్ మణికొండ స్థాయిలో పాలకొండను అభివృద్ధి చేస్తాం
- అభివృద్ధి అడ్డుకునే వారికి ప్రజలే బుద్ధి చెప్పాలి
- ప్రేమ్‌నగర్, పాలకొండ వార్డు పర్యటనలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్



మహిళలు బొట్టు పెట్టి హారతులు ఇస్తున్న దృశ్యం

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** పాలకొండ, ప్రేమ్‌నగర్ కాలనీల్లో పర్యటించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఊరేగింపుగా వచ్చి స్థానికులు బ్రహ్మరథం పటారు. మహిళలు బొట్టు పెట్టి హారతులు పట్టారు. మహబూబ్‌నగర్ పట్టణంలో సమస్యలు లేకుండా అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకే వార్డు పర్యటనలు నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. నాటికి నేటికి మహబూబ్‌నగర్‌లో అభివృద్ధిలో తేడా గమనించాలని ప్రజలను కోరారు. వార్డు పర్యటనల్లో భాగంగా ఆదివారం పాలకొండలో పర్యటించారు. పాలకొండ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీధుల వెంట యువతులు, వృద్ధుల, యువత, మహిళలతో మాట్లాడుతూ మంత్రి ముందుకు కదిలారు. ఎక్కడ ఏఏ సమస్యలు ఉన్నాయో తెలుసుకున్నారు. హైదరాబాద్‌లోని మణికొండ స్థాయిలో పాలకొండను అభివృద్ధి చెందిందన్నారు. గతంలో ఏ మాత్రం డిమాండ్ లేని భూమి, ఇప్పుడు కోట్ల రూపాయలు విలువ చేస్తున్నాయన్నారు. పాలకొండలో ఒక్క ఇంటిని కూడా కూల్చకుండా రోడ్ల విస్తరణ చేపట్టాలని సూచించారు. మినీ ట్యాంక్ బండ్, డ్రైనేజీ వ్యవస్థ, వీధి వ్యాపారులు, తాగునీటి సౌకర్యం వీధి వ్యాపారులకు దుకాణాలు తదితర అన్ని సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఒకప్పుడు సమస్యలకు నిలయంగా ఉండే ప్రేమ్‌నగర్ నేడు అభివృద్ధికి చిరునామాగా మారిందన్నారు. అభివృద్ధి కార్యకమ్రాలు అడ్డుకునే వారికి ప్రజలే బుద్ధి చెప్పాలని మంత్రి ప్రజలను కోరారు. కేవలం ఎన్నికలప్పుడే కుల, మతం పేరుతో రాజకీయం చేస్తూ ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునే కుట్ర చేస్తారని అలాంటి వారికి ప్రజలే బుద్ధి చెప్పాలని కోరారు. ప్రేమ్‌నగర్‌కు చెందిన మోబిన్ అనే యువకుడు తీవ్రమైన అనారోగ్యంతో అపస్మారక స్థితిలోకి వెళ్తే తల్లిదండ్రులు కూడా పట్టించుకోలేదని, తాము గుర్తించి హైదరాబాద్ తరలించి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కొన ఊపిరితో ఉన్న యువకుడి ప్రాణాలు కాపాడామని గుర్తుచేశారు. నియోజకవర్గ ప్రజలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బంది వచ్చినా 24గంటలు అందుబాటులో ఉంటానన్నారు. తమకు కులం, మతం ముఖ్యం కాదని ప్రజల ప్రాణాలే ఆపదలో ఉన్నవారికి సాయం చేయడమే ముఖ్యమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ రహెమాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేశ్, కౌన్సిలర్లు నరేందర్, కిషోర్ కుమార్, బాలీశ్వరి నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు, వెంకటరాములు, పాషా, జగపతిరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కాలనీల్లో పర్యటిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



## రైతుల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

**తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం : గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి**



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**మల్దకల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో శ్రీశ్రీశ్రీ భీమేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా రైతు సంబరాలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే శ్రీ భీమేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైతు సంబరాల్లో భాగంగా నిర్వహిస్తున్న బండలాగుడు పోటీలను వృషభరాజులను ప్రత్యేక పూజలు చేసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామాలలో సరైన మౌలిక సదుపాయాలు లేక గ్రామాలలో ప్రజలు అష్టకష్టాలు పడుతూ ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవడం జరిగింది. గతంలో వ్యవసాయం అంటే దండగ అనేవారని ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వంలో వ్యవసాయాన్ని పండగ చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రైతులకు మేలు చేసే విధంగా అనేక పథకాలు అమలు చేసి రైతన్నలకు అండగా నిలిచారని అన్నారు. రైతన్నకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. రైతుల కోసం రైతుబంధు, రైతుభీమా, ఉచిత కరెంటు, రైతులు పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసి వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. సీఎం కెసిఆర్ సహాయ సహకారాలతో త్వరలో గట్టు ఎత్తిపోతల పథకం పనులు త్వరగా పూర్తి కావడం జరుగుతుందని, రైతులకు చివరి ఆయకట్టు వరకురెండు పంటలకు సాగునీరు అందిస్తామి అన్నారు. గట్టు మండలానికిపూర్వ వైభవం వచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. రైతు సంబరాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ పోటీలో గెటుపోటములను సమానంగా స్వీకరించాలని, ఓటమి చెందినా నిరుత్సాహపడవద్దని ఓటమి విజయానికినాంది అని పేర్కొన్నారు. ఎంపిపి, సర్పంచ్, ఎంపిటిసి, యూత్ సభ్యులు ఎమ్మెల్యేను శాలువా, మెమెంటోతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్‌జంబురామన్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీధర్‌గౌడ్, ఎంపిపి రాజారెడ్డి, పిఎసి ఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, వైస్ ఎంపిపి వీరన్న, సర్పంచ్ లక్ష్మన్న, వివిధ గ్రామాల్లో సర్పంచ్‌లు భరత్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ సవారన్న, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీని వాస్‌రెడ్డి, తిమ్మప్పరెడ్డి, కురుమన్న, గ్రామ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



బండలాగుడు పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## తర్నికల్ గ్రామ శివారులో వాతావరణ శాఖ ప్లాస్టిక్ బెలున్ మిషన్

**కల్వకుర్తి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** వాతావరణ వివరాల సేకరణ కోసం హైదరాబాద్ ఈసీఎల్‌లోని భారత ప్రభుత్వం పరిశోధన సంస్థ టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ ఆఫ్ రిసెర్చ్ సెంటర్ అధికారులు ప్లాస్టిక్ బెలున్ మిషన్‌ను ఈ నెల 17న అంతరిక్షంలోకి పంపించారు. వాతావరణ శాఖ పరిశోధన సంస్థ వారు వాతావరణ వివరాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ప్లాస్టిక్ బెలున్ మిషన్ నుంచి సేకరించి గూగుల్ మ్యాప్ సహకారంతో కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలోని నిర్మానుష్యమైన ప్రదేశంలో ప్రజలకు ఎలాంటి హానీ కలుగకుండా ఆదివారం ఉదయం క్రిందకు దింపారు. ఏదో తెలియని పెద్ద మిషన్ అంతరిక్షం నుంచి క్రిందకు పడిందనే సమాచారం దావానంలో వ్యాపించడంతో చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి మిషన్‌ను వీక్షించారు. స్థానికుల సహాయంతో సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని వాతావరణ శాఖకు సంబంధించిన మిషన్ అది, దానిని ఎవ్వరు ముట్టుకోవద్దని, దాని నుంచి ఎలాంటి పరికరాలను తొలగించవద్దని సూచించి మిషన్‌కు రక్షణకు పోలీసులను అక్కడే ఉంచారు. వాతావరణ పరిశోధన సంస్థ శాఖ శాస్త్రవేత్తలు, అధికారులు మిషన్ ల్యాండ్ అయిన ప్రాంతానికి వచ్చి మిషన్ యొక్క సామాగ్రిని తొలగించి సురక్షితంగా హైదరాబాద్‌కు తీసుకెళ్లినట్లు వాతావరణ శాఖ ప్రవీణ్ తెలిపారు.



అంతరిక్షం నుంచి క్రింద పడిపోయిన మిషన్, వాతావరణ శాఖ బెలున్

## విగ్రహాల ప్రతిష్టాపనలో రాజకీయాలొద్దు


**● మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

**నారాయణపేట ప్రతినిధి, ఫిబ్రవరి19 ప్రభాతవార్త:** జాతీయ నాయకుల మహానుభావుల విగ్రహ ప్రతిష్టాపనలో రాజకీయాలొద్దని అచల పక్షంగా కూర్చుని నిర్ణయాలు తీసుకుని సంబరాలతో విగ్రహ ప్రతిష్టాపన చేద్దామని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఉట్కూర్ మండలం చిన్నపొర్ల గ్రామంలో శివాజీ మహరాజ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పోలీసులు, అధికారులు అడ్డుకోవడంపై మాట్లాడుతూ తను హిందూ వాహిని శివాజీ మహరాజ్ విగ్రహ ప్రతిష్టాపనకై గ్రామంలోని అచలపక్షంగా కూర్చుని చర్చించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. రాజకీయాలు చేయడానికి మతవిద్వేషాలు రెచ్చగొట్టడానికి గాను ప్రతిష్టాపనలు ఉండకూడదని ఎక్కడైనా బహిరంగ ప్రదేశాలలో విగ్రహ ప్రతిష్టాపనకు అనుమతి తప్పనిసరి అన్న విషయం స్థానిక సర్పంచ్‌కు తెలియనిది కాదని ఈ విషయంపై తనతో చర్చించి ఉంటే ఆ గొడవ జరిగేది కాదని అయన అన్నారు. శివాజీ మహరాజ్ శోభాయాత్ర ప్రారంభించిన ఎమ్మెల్యే పట్టణంలో ఛత్రపతి శివాజీ మహరాజన శోభాయాత్ర రథాన్ని నల్లజానమ్మ గుడిఆవరణలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పూజలు నిర్వహించి ప్రారంభించారు. కార్యక్రమంలో బిజెపి కార్యవర్గ సభ్యుడు కొండయ్య, కాంగ్రెస్ నాయకుడు రాజుల వాసిరెడ్డి పాల్గొనగా పాలకులపై పోరాడి ఆయన ఉత్తేజాన్ని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మక్తల్, మాగనూరు, కృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

### ఎడ్లబండ్ల గిరక పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే



**నారాయణపేట ప్రతినిధి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** పట్టణంలోని ఆత్మలింగేశ్వర దేవాలయం కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బండ్ల గిరక పోటీలను ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పూజలు చేసి ప్రారంభించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలో అతి పురాతనమైన ఆత్మలింగేశ్వర దేవాలయం కమిటి నిర్వహిస్తున్న వృషభరాజులచే ఏర్పాటు చేసిన గిరక పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ తను వ్యవసాయ కుటుంబంలో పుట్టానని పశువుల, ఎద్దుల పోషణ గురించి తెలుసని ఎడ్ల పందాలు, బండ లాగుడు, గిరక పోటీలు నిర్వహించడం తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయమన్నారు. కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రైతులు, ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు వచ్చాయని, రుణమాఫీ, రైతుబంధు వల్ల వ్యవసాయంలో అభివృద్ధి సాధించిందన్నారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ నిజాంపాషా, మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహగౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ రాజేష్‌గౌడ్, కోళ్ల వెంకటేష్, కావలి శ్రీహరి, కౌన్సిలర్లు మొగలప్ప, చీరాల సత్యనారాయణ, శివ శంకర్, అధిక రైతులు పాల్గొన్నారు.

# సేవాలాల్ ఆశయ సాధనకు కృషి చేద్దాం!

**● కలియుగంలో జన్మించిన కారణజన్ముడు సేవాలాల్ మహారాజ్ : ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి**

**కల్వకుర్తి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** కలియుగంలో జన్మించిన కారణజన్ముడు సేవాలాల్ మహారాజ్ అని, ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దామని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిలు అన్నారు. కల్వకుర్తి పట్టణంలో హరిహర టౌన్‌షిప్‌లో ఆదివారం సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని కల్వకుర్తి మండల గిరిజనులు పెద్ద ఎత్తున సేవాలాల్ మహారాజ్ ర్యాలీని నిర్వహించారు. సంతు సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ సేవాలాల్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం పండుగగా గుర్తించిందని, సీఎం కేసీఆర్ ప్రభుత్వం గిరిజనులు ఆర్థికంగా, సామాజిక, రాజకీయంగా ఎదగాలనే ఉద్దేశంతో 6శాతం ఉన్న రిజర్వేషన్లను 10 శాతానికి పెంచిందన్నారు. గిరిజన సమగ్రా భివృద్ధికి రూ.13.500వేల కోట్లను బడ్జెట్‌లో ప్రవేశ పెట్టడం, తాండలను గ్రామ పంచాయతీలుగా గుర్తించి తాండాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ఎస్టీ సబ్ ప్లాన్ క్రింద అనేక కార్యక్రమాలు చేపట్టి సేవాలాల్ ఆశయ సాధన కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం వచ్చిన ప్రముఖులకు, భక్తులకు నైవేధ్యాలు సమర్పించారు. కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, కల్వకుర్తి బీఆర్ఎస్ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్, వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ ధ్యాప విజితారెడ్డి, జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్, కల్వకుర్తి ఎంపీపీ సామ మనోహర్ చెన్నకేశవ,కౌన్సిలర్లు సూర్యప్రకాష్‌రావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య, బీఆర్ఎస్ నాయకులు కుడుముల మనోహర్‌రెడ్డి, రాము, హన్మనాయక్, గిరిజన సోదరులు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



సంతు సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## ఘనంగా శివపార్వతుల కల్యాణమహోత్సవం

**నవాబ్‌పేట,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఇప్పటూరు శ్రీ శివాంజనేయ దేవస్థాన కమిటి ఆధ్వర్యంలో శనివారం రాత్రి శివపార్వతుల కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. మల్లేపల్లి బ్రహ్మశ్రీ కందాళ శ్రీనివాసాచార్యులు వారి అల్లుడు పెద్దపల్లి బ్రహ్మశ్రీ వంబీపురం వంశీకృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో జరిగినఈ కార్యక్రమంలో సురేందర్, ఎట్టి శ్రీనివాస్ దంపతులు పాల్గొన్నారు.



## నిఖార్సైన నాయకుడు ఆవ మల్లయ్య



మల్లయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆవ మల్లయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని, ఆయన పదవి ఉన్న లేకున్న ప్రజల కోసం, పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే నాయకుడని, ఆయన మరణం కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆవ మల్లయ్య మొదటి వర్ధంతిని పురస్కరించుకొని మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆవ మల్లయ్య కుటుంబ సభ్యులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి,మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి,కుడుముల చంద్రకాంత్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, నిజాం, సైదులు యాదవ్ తదితరులు ఉన్నారు.

## గొర్రెలు, మేకలల్లో సామూహిక నట్టల నివారణ కార్యక్రమం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** జిల్లాలోని మొత్తం 9.7 లక్షల గొర్రెలకు మరియు 2 లక్షల మేకలకుజూన్ 8 నుంచి 14 వరకు సామూహికంగా నట్టల నివారణ మందులు త్రాగించబడుతాయని నాగర్ కర్నూల్ జిల్లా పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి.వి. రమేష్ పేర్కొన్నారు. జిల్లాలోని 20 మండలాల్లో మొత్తం 150 మంది సిబ్బం ది 47 జట్లుగా ఏర్పడి కార్యక్రమంలో పాల్గొంటారని తెలియజేశారు. గొర్రెల, మేకల శరీరంలో నులిపురుగులు, కార్జపు జలగలు, పొట్ట జలగలు, బద్దె పురు గులు మొదలైనవి ఉండటం వలన జీవాలు నీరసిస్తాయి కాబట్టి వీటిలో పెరు గుదల మందగించడం, రక్తహీనత, ఎద రాకపోవడం, బలహీనమైన పిల్లలు జన్మించడం,వ్యాధుల బారినపడటం మొదలైన సమస్యలు తలెత్తుతాయ న్నారు.నట్టలనివారణకార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



జిల్లా పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి.వి. రమేష్

## స్నేహితుడికి పూర్వవిద్యార్థుల ఆర్థిక సాయం



స్నేహితుడకి ఆర్థిక సహాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

**దేవరకద్ర,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** సాటి స్నేహితుడికి పూర్వవిద్యార్థుల ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. కష్టాలలో ఉన్న స్నేహితుడికి మోము న్నామని భరోస ఇచ్చారు. కౌకుంట్ల మండలానికి చెందిన నీలిఆశన్న కుమారుడు నీలిచక్రధర్ గత 15 రోజులగా మెదడు వాపు వ్యాధిన బారినపడి హై ద్ర బాద్‌లోని శ్రీకర అసుపత్రిలో చికిత్స పొందున్నాడు. అయితే ఈ విషయం తెలుసుకొన్న సాటి స్నేహితులైన స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2001-02 ఏడాది బ్యాచకు చెందిన 10వతరగతి చదువుకొన్న పూర్వ విద్యా ర్థులు నీలిచక్రధర్‌కు తమ వంతు సహాయంగా అందజేయాలని నిర్ణయించారు. అందులో బాగంగానే రూ.67వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు. దీంతో కష్టాలలో ఉన్న సాటి స్నేహి తుడికి ఆర్థికసహాయం చేసిన పూర్వవిద్యార్థులను గ్రామస్థులు అభినందించారు.

## కాలి గజ్జె ఘల్లుమన్నది

**దేవరకద్ర,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం నార్లోనికుంటలో ఆదివారం అడుగుల భజన చూపరులను ఎంతగానో ఆకట్టుకొంది. శివరాత్రి పర్వదినం సందర్భంగా శివపార్వతుల కళ్యాణమహోత్సవం సందర్భంగా ఊరేగింపులో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాటలకు అనుగుణంగా యువకులు చేసిన ఈ భజన వారిలోని ప్రతిభను కళ్ళకు కట్టినట్లు కనిపిచింది. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు.



నార్లోనికుంటలో అడుగుల భజన చేస్తున్న యువకులు

# ప్రజల సహకారం ఉంటేనే అభివృద్ధి సాధ్యం

**- ప్రజల సహకారంతోనే హరితహారంలో ప్రథమ స్థానం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం**

**కల్వకుర్తి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** ప్రజల సహకారం ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని,అటువంటి సహకారం అందించిన వివేకానంద కాలనీ వాసుల కృషిని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అభినందించారు. ఆదివారం కాలనీ వాసులు ఏర్పాటు చేసిన అభినందన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హైదరాబాద్‌కు అతి సమీపంలో ఉన్న కల్వకుర్తి నాలుగు జాతీయ రహదారులు ఏర్పడటం వల్ల కల్వకుర్తికి ఎంతో ప్రాధా న్యత ఏర్పడిందన్నారు. జాతీయ రహదారులతో పాటు గ్రామాలు, పట్ట ణాలు త్వరితగతిన అభివృద్ధి చెందుతున్నాయని, రియల్ ఎస్టేట్ శరవే గంతో కల్వకుర్తి రూపు రేఖలు మారుతున్నాయన్నారు. అందరి సహకా రంతో గత సంవత్సరం కల్వకుర్తి పట్టణానికి హరితహరం రాష్ట్రంలో ప్రథమ స్థానం రావడం సంతోషంగా ఉందని, పట్టుదలతో కల్వకుర్తి అభి వృద్ధికి ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేస్తానని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అన్నారు. కాలనీ అభివృద్ధిలో 11వ వార్డు కౌన్సిలర్ చైతన్య కిశోర్‌రెడ్డిల సహకారాన్ని కాలనీ వాసులు సంతోషం వ్యక్త పరిచారు. సమావేశంలో నాయకులను శాలువాలు,పూలమాలలతో ఘనం గా సన్మానించారు.కార్యక్రమంలోకౌన్సిలర్లు సూర్యప్రకాష్‌రావు, బోజిరెడ్డి, యాదమ్మ శ్రీనివాసులు, ఏజాజ్, కాలనీవాసులు జగన్మోహన్‌రెడ్డి, నారాయణ గౌడ్,రాంగోపాల్,శేఖర్‌రెడ్డి,అశోక్‌రెడ్డి,వెంకట్‌గౌడ్, విష్ణు, పరుశరాములు, ప్రసాద్, వెంకట్‌రెడ్డి, శేఖర్, శ్రీనివాస్ ఉన్నారు.



మున్సిపల్ చైర్మన్‌తో పాటు కౌన్సిలర్లను సన్మానిస్తున్న దృశ్యం

## కోయిల్‌కొండ ఖిల్లాగట్టును సందర్శించిన ఆరోగ్య వాకింగ్ కమిటీ సభ్యులు

**కోయిల్‌కొండ,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కొత్తకోటకు చెందిన ఆరోగ్య వాకింగ్ కమిటి క్లబ్ సభ్యులు 50 మంది ఉమ్మడిగా ఆదివారం కోయిల్‌కొండ జలాగట్టును సందర్శించారు. కోయిల్‌కొండ జలాలో వెలసిన చారిత్రక కట్టడాలను చూసి వారు ఎంతో సంబరపడ్డారు. అతి పురాతన కట్టడాలు మహాద్భుతంగా ఉందని కమిటి సభ్యులు కితాబునిచ్చారు. ఈ సందర్భంగా ఆరోగ్య వాకింగ్ కమిటి క్లబ్ సభ్యులు శేఖర్‌గౌడ్ మాట్లాడుతూ 8 సంవత్సరాల క్రితం కొత్తకోటలో ఆరోగ్య వాకింగ్ కమిటి క్లబ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆరోగ్య వాకింగ్ కమిటి క్లబ్ ద్వారా సమాజంలోని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ప్రతినిత్యం వాకింగ్ చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. సెలవు దినాలలో మా వీలును చూసుకుని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని చారిత్రక కట్టడాలను సందర్శించడం జరుగుతుందన్నారు. దీంట్లో భాగంగానే కోయిలకొండ జల్లా గట్టును సందర్శించడం జరిగిందన్నారు. కోయిల్‌కొండ కోట మహాద్భుతం అన్నారు. ఇక్కడి విశేషాలను తెలుసుకుని చారిత్రక కట్టడాలను చూడడం జరిగిందన్నారు. కోయిల్‌కొండ జల్లా గట్టు సందర్శనకు వచ్చిన కొత్తకోట ఆరోగ్య వాకింగ్ కమిటి క్లబ్ సభ్యులను గ్రామ సర్పంచ్ బి. కృష్ణ అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బి. కృష్ణ వారితో కలిసి కాసేపు సరదాగా ముచ్చటించి కోయిలకొండ జల్లా గట్టు చారిత్ర విషయాలను వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట ఆరోగ్య వాకింగ్ కమిటి క్లబ్ సభ్యులు రాములు యాదవ్, కృష్ణ, నరేష్‌గౌడ్, లక్ష్మిరెడ్డి, చిన్న రమేష్, గోపి, కృష్ణ, జగన్, పాండు, శ్రీను, రమేష్, శంకర్ పాల్గొన్నారు.



కోయిల్‌కొండ ల్లాగట్టును సందర్శించిన కొత్తకోట ఆరోగ్య వాకింగ్ కమిటీ క్లబ్ సభ్యులు

# భక్తి శ్రద్ధలతో షబ్ ఏ మేరాజ్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జామ మస్జీద్‌లో శనివారం రాత్రి షబ్ ఏ మేరాజ్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. రాత్రి 9.30 గంటలకు ప్రత్యేక నమాజ్ అనంతరం ఖతం ఖురాన్, నాతే పాక్‌తో షబ్ ఏ మేరాజ్ జల్సాను ప్రారంభించారు.అనంతరం ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన దారుల్ మారిఫ్ హజరత్ అల్లామా డాక్టర్ ముఫ్తి మహమ్మద్ షర్ఫుద్దిన్ ఖాద్రీ నిజామి షబ్ ఏ మేరాజ్ ప్రాముఖ్యతను వివరించారు. భూమి నుంచి దివికి మహమ్మద్ ప్రవక్తసల్లల్లాహు అలైహివసల్లం దేవుడిని దర్శించుకోవడానికి వెళ్లిన విధానాన్ని ఖురాన్ ఆధారంగా వివరించారు. షబ్ ఏ మేరాజ్ ప్రాముఖ్యత ఏ పాటిదో కళ్లకు కట్టినట్లు వివరించారు. ఈ రాత్రి ప్రాధాన్యత ఎంత ముఖ్యమైనదో ప్రతి ముస్లిం సోదరుడు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఇస్లాం మత బోధనలు అనుసరిస్తూ దేవుడికి దగ్గర అవుతారని, నమాజ్‌ను విస్మరించరాదని సూచించారు. కార్యక్రమంలో మస్జీద్ కమిటీల నిర్వాహకులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అదేవిధంగాజిల్లా కేంద్రంలోమస్జీద్ ఏఖమరున్నీసా,మస్జీద్ ఏమహాఫూజ్ బిన్ మహఫూజ్, మస్జీద్ ఏ సయ్యిదా అమీనా, మెరాజ్‌మస్జీద్‌లలోకూడాషబ్‌ఏ మేరాజ్‌పర్వదిన వేడుకలు నిర్వహించారు.



షబ్ ఏ మేరాజ్ పర్వదిన ప్రాముఖ్యతను వివరిస్తున్న డాక్టర్ ముఫ్తి మహమ్మద్ షర్ఫుద్దిన్ ఖాద్రీ నిజామి

# ఖదీర్ కుటుంబానికి సీఎం కేసీఆర్ న్యాయం చేయాలి

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** శనివారం రోజు చనిపోయిన ఖదీర్‌ఖాన్ మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని, లాకప్ డెత్ ను పూర్తి స్థాయిగా విచారణ చేయాలని ఖదీర్‌ఖాన్ మరణానికి కారణమైన మెదక్ జిల్లా పోలీసుల తీరును తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష తీవ్ర ఖండించారు. ఈ సందర్భంగా ఖాదర్ పాష మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ఈ కేసును లాకప్ డెత్ గా పరిగణించాలని అన్నారు. ఖదీర్ ఖాన్‌ను చిత్రహింసలకు గురిచేసిన ఎస్సై, ఇదనదరు కానిస్టేబుళ్లను వెంటనే ఉద్యోగాల నుండి తొలగించాలని ఆయన మండిపడ్డారు. పోలీసులపై ఐపీసీ 302 సెక్షన్ కింద కేసులను నమోదు చేయాలని, ఖదీర్ ఖాన్ కుటుంబానికి రూ.50లక్షల నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అతని భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, విచారణను తప్పుదోవ పట్టిస్తున్న మెదక్ డీసీపీని వెంటనే బదిలీ చేయాలని అన్నారు. రాష్ట్రంలో ప్రజల హక్కులకు భంగం కలిగితే వెళ్లి చెప్పుకోవడానికి మానవహక్కుల కమీషన్ లేదని, ప్రస్తుతం ఖాళీగా ఉందని, మైనార్టీ వర్గాలకు చెందిన వారికి న్యాయం చేయడానికి మైనార్టీ కమీషన్ లేదని, గత3 ఏళ్లగా ఇది ఖాళీగా ఉందని వెంటనే ముఖ్యమంత్రి కేసీఆర్ దీనిని భర్తీ చేయాలని ఆయన ఎద్దేవ చేశారు.అధికారాన్ని ముఖ్యమంత్రి చేతిలోనే ఉంటేఎలా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు రఘు నాయుడు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష

# ఘనంగా శివపార్వతుల కల్యాణమహోత్సవం

**దేవరకద్ర,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం నాగారంలో ఆదివారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దేవరకద్ర యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్ దంపతుల అద్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా ఈమహహోత్సవాన్ని స్థానిక కాశి విశ్వేశ్వర అలయంలో సాంప్రదాయరీతిలో భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఈ సందర్భంగా జీలకర్ర బెల్లం,తలంబ్రాల ఘట్టాన్ని కన్ను లపండువలా నిర్వశించారు. అలాగే శివునికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. విశేష దినోత్సవం సందర్భంగా స్వామివారి పల్లకిసేవతో పాటు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అడుగుల భజ న కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కళ్యాణంలో పాల్గొన్న యంపీపీ దంపతులు

**పుట్టపల్లిలో:** దేవరకద్ర మండలం పుట్టపల్లిలో ఆదివారం శివపార్వతుల కళ్యాణమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయరీతిలో ఈ పవిత్ర పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజారి మఠం సురేశ్ స్వామిఅధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## యువతకు ఆదర్శ ప్రాయుడు.. మహారాజ్ చత్రపతి శివాజీ



సమావేశంలో మాట్లాడుతున్న అనిల్‌గౌడ్

**కల్వకుర్తి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** హిందు సామ్రాజ్య రక్షకుడు, యువతకు ఆదర్శప్రాయుడు, దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప దేశ ప్రేమికుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు రాపోతుఅనిల్‌గౌడ్ కొనియాడారు.కల్వకుర్తి మండలం వెంకటాపూర్‌లో ఆదివారం మహారాజ్ చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిచంచబడిన ఏకైక పేరు చత్రపతి శివాజీ అని వారు గుర్తు చేశారు. మొఘులుల దాడుల నుంచి హిందు మతాన్ని రక్షించిన ఘనత ఆ మరాఠ యోధుడికే దక్కుతుందని, మహిళల పట్ల అపారమైన గౌరవం కలిగి ఉండేవారన్నారు. అన్ని కళలు కలిగిన గొప్ప వీరుడని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు యాదయ్యగౌడ్, శివగౌడ్, నాగరాజు, సైదులు, గణేష్, శివగౌడ్, మహేష్, సతీష్, నాగరాజు, సైదులు, సాయికుమార్,వెంకటేష్,ప్రవీణ్, రమేష్,గణేష్, శివ,ప్రశాంత్, మణికంఠ, పవన్, కార్తీక్, జగదీష్, శివ, పాండు తదితరులు ఉన్నారు.



చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**క్లాస్‌మెట్ క్లబ్ ఆధ్వర్యంలో:** హిందు సామ్రాజ్య రక్షకుడు, యువతకు ఆదర్శప్రాయుడు, దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప దేశ ప్రేమికుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని క్లాస్‌మెట్ క్లబ్ రాష్ట్ర కార్యదర్శి కలిమిచెర్ల రమేష్ కొనియాడారు. కల్వకుర్తి పట్టణంలో మహారాజ్ చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని క్లాస్‌మెట్ క్లబ్ ఆధ్వర్యంలో శివాజీ చౌక్‌లో చత్రపతి శివాజీ చిత్రపటానికి క్లాస్‌మెట్ క్లబ్ రాష్ట్ర కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, జిల్లా కార్యదర్శి లక్ష్మినరసింహరావు, క్లబ్ అధ్యక్షులు బాదం రాఘవేందర్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలిమిచెర్ల రమేష్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిచంచబడిన ఏకైక పేరు చత్రపతి శివాజీ అని వారు గుర్తు చేశారు. మొఘులుల దాడుల నుంచి హిందు మతాన్ని రక్షించిన ఘనత ఆ మరాఠ యోధుడికే దక్కుతుందని, మహిళల పట్ల అపారమైన గౌరవం కలిగి ఉండేవారన్నారు. అన్ని కళలు కలిగిన గొప్ప వీరుడని కొనియాడారు. కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివ శ్రీనివాస్, డివిజన్ కార్యదర్శులు శ్రీధర్, కృష్ణయ్య, ఉపాధ్యక్షులు నర్సి రెడ్డి, శివజగదీశ్వర్, అశోక్, పూర్తి రమేష్, పాపయ్య, కుమార్, సురేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ 393వ జయంతి



**గండీడ్,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 393వ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఉమ్మడి మండల జడ్పీటిసి మాచారం శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక సర్పంచ్‌చంద్రకళ, నరేష్, బిజెపి రాష్ట్ర నాయకులు కె.వి.రాములు, స్థానిక ఎంపిటిసి బాలయ్య, పిఎసెస్ వైస్ ఛైర్మన్ లక్ష్మినారాయణ, కస్లాపూర్ మాజీ ఎంపిటిసి ఆశన్న, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యానాయక్,రామచంద్రారెడ్డి, బిజెపిమండల అధ్యక్షుడు ప్రభునాయక్, మండల బిజెపి అధ్యక్షుడు కుర్వకృష్ణ, పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బోరు కృష్ణయ్య, మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గుమ్ముడాల చెన్నప్ప, జంగల్ల వెంకటయ్య, దళిత శక్తి ప్రోగ్రాం అధ్యక్షుడు పసుల శ్రీనివాస్,జూలపల్లి సర్పంచ్ కిరణ్‌కుమార్‌రెడ్డి, జంగాల భీమయ్య, పకీరయ్య, వెన్నచెడ్ వెంకట్రాములు, గోవిందు, కొండాపూర్ చెన్నప్ప, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## బహుజన స్ఫూర్తి ప్రధాత శివాజీ మహారాజ్ ఛత్రపతి శివాజీ 393వ జయంతి



చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని రాక్ హుడ్ ఉన్నత పాఠశాలలో బహుజన రాజ్య స్థాపకుడు చత్రపతి శివాజీ మహారాజ్ 393వ జయంతి వేడుకలను టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా వాగ్గేయకారుడు రాజారామ్ ప్రకాష్ మాట్లాడుతూ భారతమాత ముద్దుబిడ్డ బహుజనుల స్ఫూర్తిదాత జాతి గర్వించదగ్గ మహా పోరాటయోధుడు ఇటువంటి మహోత్తర పోరాట యోధుడు ఒక వీరుడు మొఘులు సామ్రాజ్యాన్ని గడగడలాడించిన రాజ్‌గాడ్ కోటను నిర్మించి బహుజన చక్రవర్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కవి పండితుడు భూరోజు గిరిరాజాచారి, కవి శ్రేష్ఠుడు వ్యాఖ్యత డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ, కళాకారుడు నందిమల్ల డప్పు నాగరాజు, వైఎస్ఆర్‌టీపీ రాష్ట్ర నాయకుడు కోనింటి వెంకటేశ్వర్లు, వాల్మీకి సేవా సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, బోయ వాల్మీకి సేవా సంఘం రాష్ట్ర నాయకులు కావలి బాలస్వామి నాయుడు, డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగనిగళ్ల చెన్నరాముడు, పాలిటెక్నిక్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు గంధం రత్నం, మహిళలు పాల్గొన్నారు.



వనపర్తి జిల్లా కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి.

వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

## బాధిత కుటుంబానికి ఇన్సురెన్సు చెక్కు అందజేత


ఇన్సూరెన్స్ చెక్కును అందజేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి క్రైమ్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం బుద్దారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ భీమా నుండి మంజూరు అయిన రూ.2లక్షల ఆర్థిక సహాయాన్ని వనపరినత ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అందజేశారు. ఇటీవల బైకు అదుపుతప్పి మన్నెం మృతి చెందాడు. ఆయనకు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండడంతో మంజూరైన ఇన్సు రెన్స్ చెక్కును ఆయన భార్య సుమిత్రకు మంత్రి అందజేశారు. ఈ కార్యనరకమంలో మున్సిపల్ చైర్మెన్ గట్టుయాదవ్, కోటీశ్వర్ రెడ్డి, శ్రావణ్ కుమార్, తదితరులు ఉన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి


ద్విచక్ర వాహనం అదుపుతప్పి మృతి చెందిన ఖాదర్

**వీపనగండ్ల, ఫిబ్రవరి19 ప్రభాతవార్త:** కొల్లాపూర్ మండలం రామాపురం గ్రామానికి చెందిన వ్యక్తులు ఖాదర్, అతని చిన్న కుమారుడు ఇద్దరు కలిసి పెదనదకుమారుని వివాహపత్రికలు అయ్యవారిపల్లిలొ వారి బంధువులకు ఇచ్చి గ్రామానికి తిరిగి వస్తుం డగా వీపనగండ్ల మండల పరిధిలోని గోవర్దనగిరి గ్రామం దగ్గర వేగంగా వెళ్తున్న ద్విచనరక వాహనం అదుపుతప్పి తండ్రి ఖాదర్ మృతి చెందాడు. చిన్నకుమారునికి తీవ్ర గాయాలు అయ్యాయని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్సై రామన్‌గౌడ్ తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం


హనుమంతు మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న దృశ్యం

**అడ్డాకుల, ఫిబ్రవరి19 ప్రభాతవార్త:** మండల పరిధిలోని శాఖాపూర్ గ్రామానికి చెందిన సింగిల్‌విండో డైరెక్టర్ నడిమింటి మన్నెమ్మ భర్త నడిమింటి హనుమంతు అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న సింగిల్‌విండో అధ్యక్షులు మద్దూర్ జితేందర్ రెడ్డి, ఆ కుటుంబాన్ని పరామర్శించి సింగిల్ విండో తరుపున అధ్యక్షులు మద్దూర్ జితేందర్ రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యనరకమంలో గ్రామ సర్పంచ్ జయన్న గౌడ్, సింగిల విండో డైరెక్టర్ కృష్ణయ్య, సంజీవరెడ్డి, నాగరాజు, భాస్కర్ పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీ యువకుడు మృతి


మృతి చెందిన రఘు

**అడ్డాకుల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** అడ్డాకుల మండల కేంద్ర శివారిలో 44వ జాతీయ రహదారిపై స్నేహ కంపెనీ దగ్గర బైకును ట్రాక్టర్ ఢీకొట్టింది ఈ ప్రమాదంలో ఒక్కరు అక్కడిక్కడే మృతిచెందగా మరొకరు గాయపడ్డారు. మహబూబ్‌నగర్ లోని షాబ్ గుట్టకు చెందిన రఘు(23), సాయి కుమార్ బైక్ పై వెళ్తుండగా జాతీయ రహదారిపై రాంగ్ రూట్‌లో వచ్చిన ట్రాక్టర్ ఢీకోట్టింది. ఈ ప్రమాదంలో రఘు అక్కడిక్కడే మృతి చెందాడు.

## వెంకయ్యగుట్టపై మహాదీపం



**ఖిల్లాఘణపురం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని వెంకయ్య గుట్టపై సర్పంచ్ వెంకటరమణ ఆధ్వర్యంలో మహాశివరాత్రి ని పురస్కరించుకోని శనివారం రాత్రి మహాదీపాన్ని ఏర్పాటు చేసి జ్యోతిని వెలిగించారు. మండల కేంద్రంలో ఉన్న గుట్టల్లో అతిపెద్ద ఎత్తైన వెంకయ్యగుట్టపై ప్రతి శివరాత్రికి జ్యోతిని వెలిగించడం ఆనవాయితీగా వస్తుంది. 25కిలోల నెయ్యితో పెద్దబండరాయిపై దీపం జ్యోతిని వెలిగించారు. శివరాత్రి నాడు ఉపవాస దీక్ష చేసే వ్యక్తులు జ్యోతి చూసి తీర్థప్రసాదాలు స్వీకరిస్తారించడం ఆన వాయి తీ వస్తుంది. వెంకయ్య గుట్టపై వెలిగించిన జ్యోతి గద్వాల ప్రాంతం వాసు లకు కనిపిస్తుందని ప్రచారంలో ఉంది వందలాది మంది భక్తులు గుట్టపైకి చేరుకోని జ్యోతిని వెలిగించడానికి సహకరించారు. సమయంలో వెలిగించిన జ్యోతిని వీక్షించడానికి భక్తులు ఎదురు చూశారు. ఈ కార్యనరకమంలో ఉప సర్పంచ్ యాదగిరి, వార్డు సభ్యులు గ్రామపెద్దలు, వెంకటయ్య, బురాన్, శ్రీను, ఆంజనేయులు, కృష్ణ, కృష్ణయ్య, శ్రీనివాసులు, సురేందర్, చెన్నయ్య, అనిల్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వెంకటేశ్వరుని కల్యాణం



**కొత్తకోట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** పట్టణ సమీపంలోని వెంకటగిరి క్షేత్రం నందువెలసిన లక్ష్మీ వెంకటేశ్వర స్వామి మాస కళ్యాణం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వెంకటేశ్వరుని జన్మ నక్షత్రమైన శ్రవణ నక్షత్రం సందర్భంగా స్వామి వారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. అంతకు ముందు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గొల్లబాబు, మెడిశెట్టి శ్రీనివాస్ శెట్టి, అర్చకులు సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాషాయ శోభయాత్ర..

**ఖిల్లాఘణపురం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకోని విశ్వహిందూ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో కాషాయ శోభయాత్రను ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ ఆవరణ నుండి తెలంగాణ తల్లి చౌరస్తా మీదుగా బజారు ఆంజనేయ స్వామి దేవాలయం వరకు యువకులు నృత్యాలు చేస్తూ కేరింతల నడుమ ఊరేగింపు నిర్వహించారు. ఛత్రపతి శివాజీ హిందూ సామ్రాజ్యా స్థాపనకు కృషి చేశారని బజరంగ్‌దళ్ మండల అధ్యక్షులు బెస్త శ్రీను తెలిపారు. భారతీయసంస్కృతి సాంప్రదాయాంలో హిందూమతం ఒక భాగమని అన్నారు. ఈ కార్యనరకమంలో ఉపసర్పంచ్ యాదగిరి. యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, ప్రధాన కార్యదర్శి శివ శంకర్, మాజీ ఎంపీటీసీ గోపాల్, బెస్త శ్రీను, శ్రీనివాసులు, శివ, బాలకృష్ణ, హరికృష్ణ, యువకులు పెదనద సంఖ్యలో పాల్గొన్నారు.



# శేషవాహనంపై శ్రీవెంకటేశ్వరస్వామి ఊరేగింపు

- శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు
- శివాలయంలో భక్తుల అభిషేకాలు
- అలంకరణలో శ్రీదేవిభూదేవి సమేతంగా స్వామివారి దర్శనం
- దాసంగాలతో స్వామివారికి భక్తుల నైవేధ్యాలు

**దేవరకద్ర, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి శేషవాహనసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. అయితే విశేషదినోత్సవం శివరాత్రి సందర్భంగా ఈ సేవను నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్నరథ మండపం వరకు శ్రీదేవిభూదేవి సమేతంగా స్వామివారి సేవను నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు, భక్తుల హరినామ శ్చరణ, కాగ డాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలను నిర్వహిం చారు. అనంతరం స్వామి వారిని మళ్ళీ గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు:** మన్యంకొండలో శేషవాహనసేవ సందర్భంగా స్వామి వారు శేషవాహనం పై శ్రీదేవిభూదేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు, బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్ కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


దర్శనానికి బారులు తీరిన భక్తులు


మన్యంకొండలో శేషవాహనసేవ నిర్వహిస్తున్న పురోహితులు

**శివాలయంలో భక్తుల పూజలు:** శివరాత్రి సందర్భంగా వివిద ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు మన్యంకొండ దేవస్థానం అనుబంద దేవాలయమైన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయంలోని శివ లింగాన్ని నాగపణితో అలంకరించి వివిద పూజలు నిర్వహించారు. శివాలయాన్ని విధ్యుత్ బల్బులతో శోభాయమానంగా అలంకరించారు.

**స్వామివారికి దాసంగాలు..** స్వామి వారి ఉత్సవాలు ముగింపుదశకు చేరడంతో భక్తులు మన్యంకొండకు విశేషదినాలలో అధికసంఖ్యలో వస్తున్నారు. ఈ సందర్భంగా కోనేరులో పుణ్య స్నానాలు ఆచరించి భక్తులు స్వామివారికి ప్రీతిపాత్రమైన దాసంగాలను సమర్పించి స్వామి వారిని దర్శించుకొన్నారు. మరి కొంతమంది తలనీలాలు సమర్పించారు. ఆదివారం కూద సెలవు దినం కావడంతో మన్యంకొండకు భక్తులు స్వామివారి దర్శనానికి అధికసంఖ్యలో తరలివచ్చారు. దీంతో మన్యంకొండలో భక్తుల రద్దీ కనిపించింది. వివిధ ప్రాంతాలనుండి శివరాత్రి సందర్భంగా దేవస్థానానికి వచ్చిన భక్తులు తమ ఉపవాసదీక్షలను విరమించారు.




స్వామివారికి మహామంగళహారతి ఇస్తున్న అళహరి రామకృష్ణ


దాసంగాలు పెడుతున్న భక్తులు


తలనీలాలు సమర్పిస్తున్న బాలుడు

# హన్వాడ మినీ ట్యాంక్ బండ్‌పై శివాజీ, అమర జవాను విగ్రహం నిర్మిస్తాం

### ●మండల పరిషత్ అధ్యక్షుడు ఎ. బాలరాజు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** హన్వాడ మినిట్యాంక్ బండ్‌పై శివాజీ, అమర జవాను విగ్రహం నిర్మిస్తామని మండల పరిషత్ అధ్యక్షుడు ఎ. బాలరాజు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ జన్మదినం సందర్భంగా ఆరెకటిక మండల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మండలంలో శివాజీ జయంతి జరుపుకోవడం శుభపరిణామమన్నారు. ఆరెకటికల కోసం మండల కేంద్రంలో మార్కెట్ ఏర్పాటు చేశామన్నారు. మాంసం వృత్తిదారులకు సరిపడే దుకాణ సముదాయాలు కల్పిస్తామని అన్నారు. మండల కేంద్రమైన హన్వాడ గ్రామానికి చెందిన కటిక బాల్‌రాం, అణసూజ దంపతుల కుమారుడు దేశరక్షణ సమయంలో తీవ్రవాదులు కాల్పుల్లో అమరులైన ఆంజనేయులు విగ్రహం ఏర్పాటు చేస్తున్నారు. ఈ విషయం మంత్రి శ్రీనివాస్‌గౌడ్ దృష్టికి తీసుకుని వచ్చినట్లు తెలిపారు. ఆరెకటిక సంఘం మండల నాయకులు తన దృష్టికి తీసుకొచ్చిన ఎకరం భూమి, సామాజిక వర్గానికి స్మశానవ ఆటిక స్థలం కోసం తనవంతుగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఆరెకటిక అభివృద్ధి సంఘం రాష్ట్ర నాయకులు బీజాపూర్ ఖాజారాం మాట్లాడారు. ప్రభుత్వం తీసుకొస్తున్న మటన్ మార్టులను విరమించు కోవాలని కోరారు. మండలంలో శివాజీ విగ్రహం ఏర్పాటు చేసే అంశం మంత్రి ప్రస్తావించడం హర్షించదగిన విషయమన్నారు. మండల ఆరెకటిక సంఘం అధ్యక్షుడు మాల్‌పూర్ రవిందర్ జీ మాట్లాడుతూ ఆరెకటిక సామాజిక వర్గానికి ప్రభుత్వ పథకాలు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు అందరికి ఇవ్వాలని, తమ జాతివారు అన్ని రంగాలలో వెనకబడి దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. మా ఆరెకటికలకు మండల కేంద్రంలో ఎకర భూమి, మా సంఘం భవనం అందులో నిర్మాణం కోసం కోటి రూపాయలు విడుదల చేయాలని అందుకు మండల పరిషత్ అధ్యక్షుడు బాలరాజు చొరవ తీసుకుని మా సంఘ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అదేవిధంగా మండలంలో ఆరెకటిక కులస్తులున్న గ్రామాలలో మాంసం మార్కెట్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మాంసం వృత్తి నిర్వహించే వ్యాపారులకు బ్యాంకు లింకేజీ లేకుండా రుణాలు ఇప్పించాలని కోరారు. మాంసం వ్యాపారం జరిగే ప్రాంతంలో రక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు. మా కులవృత్తి దారులను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని అన్నారు. మండల బిజెపి అధ్యక్షుడు ఎం.వెంకటయ్య మాట్లాడుతూ మండల కేంద్రంలో శివాజీ జన్మదినం ఆరె కటిక సంఘం నాయకులు నిర్వహించడం సంతోషదాయకంగా ఉందన్నారు. మండల కేంద్రంలో చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు పార్టీ పరంగా వందశాతం సహకరిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏముల కృష్ణయ్య మాట్లాడుతూ ఇన్ని రోజులకైనా ఆరెకటిక సంఘం నాయకులకు చలనం రావడం సంతోషంగా ఉందని అన్నారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కాశిం మాట్లాడుతూ ఆరెకటిక సంఘం నాయకులు ఐక్యంగా ఉండాలని అన్నారు. ఐకమత్యంగా ఉంటేనే హక్కులను సాధించుకోవచ్చని సూచించారు. అంతకు ముందు వేపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన శివాజీ జయంతి వేడుకలలో పాల్గొని ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మామిడిమాడ సత్యప్రమాణము, మహెందర్‌రెడ్డి, మండల ప్రధానకార్యదర్శి జె.శ్రీనివాసులు, జి. నరేష్, జె.నరేష్, జె.సురేష్, నవీన్‌కుమార్, నారాంజీ, యాదయ్య, నర్సోజీ, నర్సిం లు, చింటు, శ్రీనివాసులు, మైబూజీ, బాలాజీ, సాయిబాలాజీ, మహెందర్, అశోక్, శంకర్, రాజు, రామోజీ తదితరులు పాల్గొన్నారు.



ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

# దళితబంధు నిధులను విడుదల చేయాలి

**21న ఇంద్రపార్క్‌లో జరిగే ధర్నాను జయప్రదం చేయండి : తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల రాము మాదిగ**

**వీపనగండ్ల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** దళితబంధు నిధులను రూ.17, 700వేల కోట్లను వెంటనే విడుదల చేసి లబ్ధిదారులను గుర్తించి వెంటనే పంపిణీ చేయాలని తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుల మీసాల రాము మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వనపరినత జిల్లా వీపనగండ్ల మండల కేంనరదంలోని మహనీయుల విగ్రహాల ముందు తెలంగాణ దండోరా మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కర పత్రాలను విడుదల చేయుటకై ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దళితబంధు నిధులను వెంటనే విడుదల చేయాలని, లబ్ధిదారులను గుర్తించి పంపిణీ చేయాలని ఆయన అన్నారు. తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గడ్డ యాదయ్య మాదిగ, మహా ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ముత్యపాగ నర్సిం గ్‌రావు మాదిగ ఆధ్వర్యంలో ఈనెల 21న ధర్నా చౌక్, ఇంద్ర పార్క్ లో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి 10జిల్లాల నుండి మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించకుండా తక్షణమే దళితబంధు ప్రతి ఒక్కరికి వర్తించే విధంగా చొరవ తీసుకోని అర్హులైన ప్రతి ఒక్కరికి దళిత బంధు పథకాన్ని అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యనరకమంలో తెలంగాణ దండోర యువసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు, మండల అధ్యక్షుడు మీసాల రాజశేఖర్, తెలంగాణ దండోర కళాకారుడు గడ్డల మద్దిలేటి, తెలంగాణ దండోర విద్యార్థి నాయకులు మీసాల గంగులి, ఎంఎస్ దేవా, ప్రసాద్, తెలంగాణ దండోర స్టూడెంట్ ఆర్గనైజేషన్ మండల అధ్యక్షులు గడ్డమీది రాధాకృష్ణ, యువసేన మండల అధ్యక్షులు శివ, శ్రీరామ్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలను విడుదల చేస్తున్న దళిత నాయకులు

# అలంపూర్, ఉండవల్లి పోలీస్ స్టేషన్లను సందర్శించిన జిల్లా ఎస్పీ

**అలంపూర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ సృజన ఆదివారం అలంపూర్, ఉండవెల్లి, ఇటిక్యాల పోలీస్ స్టేషన్లను సందర్శించారు. ఆయా పోలీస్ స్టేషన్లలో సిబ్బంది నిర్వహిస్తున్న విధులు, స్టేషన్ పరిసరాలను, పలు రికార్డులను తనిఖీ చేశారు. అందులో భాగంగా ఆయా పోలీస్ స్టేషన్ల ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాల, రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్‌టీమ్, ఎస్‌హెచ్‌ఓ, మెన్ రెస్టరూం, లాక్ ఆప్ రూమ్‌ను పరిశీలించారు. 5ఎస్ అమలు తీరును పరిశీలించారు. ఆయా కేసులలో పట్టుబడ్డ వాహలను కోర్టు అనుమతి తీసుకుని వాహన యజమానులకు అప్పగించాలని సూచించారు. స్టేషన్‌లో రోజు వారిగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ, సెంట్రీ రిలీఫ్ బుక్, ద్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్, బీట్ ద్యూటీ బుక్స్, సస్పెక్ట్ చెక్ రిజిస్టర్, సుపీరియర్ ఆఫీసర్స్ విజిటంగ్ బుక్స్, ఫైనల్ రిపోర్ట్సు తదితర రికార్డులను తనిఖీ చేశారు. మహిళ అధికారులు రెస్టరూం సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ స్టాఫ్‌కు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అలంపూర్ సిఐ సూర్యనాయక్, ఎస్సైలు మహెందర్, బాలరాజు, గోకారి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## క్రీడలు సోదరభావాన్ని పెంపొందిస్తాయి

**గండీడ్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దవార్వాల్ గ్రామంలో నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డి టోర్నమెంట్‌లో పెద్దవార్వాల్ ప్రో కబడ్డి లీగ్ 1 విజేతగా చౌదర్పల్లి, రన్నర్‌ప్‌గా పెద్దవార్వాల్ జట్లు నిలిచాయి. విజేతగా నిలిచిన చౌదర్పల్లి జట్టుకు రూ. 10వేలు, రన్నరప్‌కు రూ. 5 వేలు నగదు అందజేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ క్రీడలు సోదర భావాన్ని పెంపొందిస్తాయన్నారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ చెన్నారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి. నరసింహారావు, వైఎస్ఆర్‌టిపి పరిగి ఇంచార్జి ఎండి గౌస్ పాషా, బిజెవైఎం మండల అధ్యక్షులు వెంకటేష్, కాశినాథ్‌రెడ్డి, ఎస్ఎంసి ఛైర్మన్ కృష్ణయ్య, వెంకటేష్, అనిల్, చాకలి శేఖర్, రవికుమార్, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గానికి రెండవ విడత సిసి రోడ్లకు 6 కోట్ల 36 లక్షలు మంజూరు


పాండురంగారావు, పంచాయతీరాజ్ ఏఈ

**ఇటిక్యాల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలలో సిసి రోడ్లు నిర్మాణం చేసేందుకు అలంపూర్ నియోజకవర్గానికి ఎమ్మెల్యే అబ్రహం ఆధ్వర్యంలో గ్రామాలను అభివృద్ధి పరిచేందుకు 6 కోట్ల 35 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు పంచాయతీరాజ్ ఏఈ పాండురంగారావు తెలిపారు. రెండవ విడతలో ఈ నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఇటిక్యాల మండలానికి 34 పనులకు గాను 1 కోటి 75 లక్షలు మంజూరుకాగా షాబాద్ 10 లక్షలు, వేముల 10 లక్షలు, చాగాపురం 10 లక్షలు, సాతర్ల 10 లక్షలు, బి. వీరపురం 10 లక్షల చొప్పున అదేవిధంగా ఇటిక్యాల, కొండేరు, బట్లదిన్నె కోదండపురం, తిమ్మాపురం, ఉదండాపూర్, గోపాల్‌దిన్నె, గార్లపాడు, శివనంపల్లి, జింకలపల్లి, మొగలిరావల్ చెరువు, మునగాల, నక్కలపల్లి, శనగపల్లి, వల్లూరు, పెద్దదిన్నె, నక్కలపల్లి గ్రామాలలో 5 లక్షల రూపాయల చొప్పున సిసి రోడ్లకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిధులు మంజూరైనట్లు ఏఈ పాండురంగారావు తెలిపారు. మంజూరైన పనులను గ్రామాలలో మార్చి 25వ తేదీలోగా పనులు పూర్తి చేయాలని కోరారు. అదేవిధంగా అలంపూర్ మండలంలో 11 పనులకు 55 లక్షల రూపాయలు, అయిజ మండలంలో 48 పనులకు 2 కోట్ల 5 లక్షలు, మానవపాడు మండలంలో 14 పనులకు 70 లక్షలు, రాజోలి మండలంలో 7 పనులకు 40 లక్షలు, వడ్డేపల్లి మండలానికి 12 పనులకు 60 లక్షలు, ఉండవెల్లి మండలంలో 12పనులకు 60 లక్షలు, మొత్తం 7 మండలాలలో 132 పనులకు గాను 6 కోట్ల 35 లక్షల రూపాయలు సిసి రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరైనట్లు ఏఈ పాండురంగారావు తెలిపారు.

## ఘనంగా వీరభద్రస్వామి అగ్నిగుండం



**దేవరకద్ర, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం కౌకుంట్లలో ఆదివారం తెల్లవారుజామున వీరభద్రస్వామి అగ్నిగుండం పూజా కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శివాలయం ముందు వీరభద్రస్వామికి పూజారి మఠం సూరేశ్‌స్వామి అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ అబిషేకాలు నిర్వహించారు. ఆచారం ప్రకారం నందికోల ఆడుతూ, ఖడ్గాలు చదువుతూ భక్తులు స్వామివారిని ఊరేగింపును ఎంతో కోలాహలంగా అగ్నిగుండం వద్దకు తీసుకవచ్చారు. అక్కడ స్వామివారికి సాంప్రదాయరీతిలో ప్రతేక పూజలు నిర్వహించారు. అగ్నిగుండం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. అనంతరం దేవస్తానం ముందు కణకణమండే అగ్నిగుండలో భక్తులు నడిచి తమ భక్తిని చాటుకొన్నారు. దీంతో దేవస్థానం ప్రాంతంలో ఆధ్యాత్మికవాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామస్థుల అధికసంఖ్యలో పాల్గొన్నారు.